

# యవ్వనస్థుల ప్రపంచం

మార్చి 2024



# యేసుని గాయములు

యేసు, 2000 సంవత్సరములకు మునుపు మనలను
పాపమునుండి కాపాడి, మన గాయములను పొందుకున్నారు.



ప్రియమైన
యవ్వన హృదయములకు
ప్రియమైన శుభములు!

# ప్రధాన ద్వారము

"అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడుగాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి. నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి."
(యెషయా 53:3,4)

తన యొక్క కళాశాల చదువును ముగించుటకు చక్కగా చదివుచున్నాడు Ashok. అతని యొక్క పుట్టినరోజునాడు తన యొక్క స్నేహితులకు విందును ఇచ్చుటకు కోరెను. అందుకొరకు తగిన దినమున అతనియొక్క స్నేహితులు అందరు అతని ఇంటికి వస్తున్నట్లుగా చెప్పేసారు. Ashok తన తండ్రిని చూసి చెప్పిన మాటలు; "నా స్నేహితులు నా పుట్టినరోజుని జరుపుటకు ఇంటికి వచ్చుచున్నారు, కాబట్టి మీ యొక్క ఘోరమైన మొహమును చూపించి నా పరువును తీసివేయకండి" అని మిక్కిలి కఠిణముగా మాట్లాడాడు. ఆ వయసైన తండ్రిగారు కూడ సరే అని అంగీకరించారు. నిర్దేశించిన రోజున అతని యొక్క స్నేహితులు అందరు ఇంటికి వచ్చి Cake కట్ చేయగ. అప్పుడు Ashok తెలియకుండా వ్రేలిని కోసుకొన్నాడు. అప్పుడు తండ్రిగారు ప్రేమను అణచుకోలేకుండా బయటికి పరుగెత్తి వచ్చి సహాయపడుటకు ప్రయత్నించారు. అప్పుడు Ashokయొక్క స్నేహితులు అందరు తండ్రిగారియొక్క ఆ అవలక్షణమైన ఆ మొహమును చూసి మొహమును మాడ్చుకొని విందు వద్దు అని ఇంటిని వదిలి వెళ్లిపోయారు. Ashok బాగా కోపగించుకొని "ఎందుకు ఇలా చేశారు, బయటికి వచ్చి నా స్నేహితులముందర నన్ను అవమానించారే" అని తండ్రిగారి మనస్సు బాగా గాయపడునట్లు మాట్లాడాడు.



వెంటనే తండ్రి తన గాయముకొరకైన కారణమును చెప్పారు. "చిన్నవయస్సులో నీవు (Ashok) ఊయ్యాలలో ఉండినప్పుడు ఇల్లు అకస్మాత్తుగా నిప్పు అంటుకొని మండుకొనుటకు ప్రారంభించింది; నేను ఏమి చేయవలెనని తెలియకుండా, వెంటనే లోపలికి పరుగెత్తి ఉయ్యాలలో ఉండిన నిన్ను ఎత్తుకొని బయటికి పరుగెత్తి వచ్చునప్పుడు ఈ గాయము ఏర్పడినది. నిన్ను కాపాడుటకు నా అందమును కోల్పోయాను" అని కన్నీటితో చెప్పారు. దీనిని విన్న Ashok మనస్సు విరిగిపోయింది. తండ్రిని కౌగలించుకొని ఆ వికారమైన మొహమును ముద్దుపెట్టుకొన్నాడు.

**నాకు ప్రియమైన యవ్వనస్థుడా, 2000 సంవత్సరములకు ముందుగా నిన్ను కాపాడుటకు, నీకు ఒక అందమైన, ఆశీర్వాదకరమైన జీవితమును ఇచ్చుటకు, ఆయన నీ పాపముకొరకు గాయములను అంగీకరించారు.**

| | |
|---|---|
| ఆయన అయిదు ఖండముల ప్రజలకొరకు అయిదు గాయములను అంగీకరించారు. | ఆయన గాయములను అంగీకరించారు. నీకు స్వస్థతను అనుగ్రహించుటకొరకు. |
| ఆయన గాయములచేత నీకు విడుదల కలదు. | ఆయన గాయములచేత నీకు రక్షణ కలదు. |
| నీ పాపములకొరకు నీవు గాయపడవలసినది | ఆయన గాయములచేత స్వస్థపరచబడి, ఓదార్చబడ్డావు. |

**యేసుని గాయములకు, దెబ్బలకూ ఒక కారణము కలదు. ఆయన గాయముల ఫలితముచేత లేచిన ప్రతి ఒక్క యవ్వనస్థుడు అగ్నిదండముగా ఆయనకొరకు మండుచూ ప్రకాశించుచున్నారు. ఆయన గాయములచేత స్వస్థత, విడుదల పొందుకొనిన నీవు, ఏమి చేయుచున్నావు?**

**"ఆలోచించినది చాలు పనిచేయి! ఎండిపోయి, పడినది చాలు స్థిరపడు!**

క్రీస్తు పరిచర్యలో
అవినాష్




ఈ శీర్షికలో ఈ నెల మనము చూడబోయే ముత్యం, ఫీబే (Phoebe). ఫీబేను గురించి లేఖనములో రెండే వాక్యములు మాత్రమే కలదు (రోమా 16:1,2). ఫీబే అన్నటువంటి పేరుకు అర్థం ప్రకాశం లేదా మెరయుట అని లోకోక్తి. ఫీబే అర్థం లాగానే ఈమే క్రీస్తుకొరకు ప్రకాశించింది. ఫీబే కెంక్రేయ ఊరికి చెందినవారు. ఫీబేను గురించి అపోస్తలుల కార్యములో పౌలు ఎక్కువగా మాట్లాడకుండా ఉండవచ్చును. కాని ఫీబే లేదంటే రోమ పత్రికను, రోమా పరిశుద్ధ సంఘము పొందియుండేది కాదు.  ఎందుకనగా ఫీబే యొక్క పరిచర్య రోమా పత్రికను కెంక్రేయాలో రోమా పరిశుద్ధ సంఘమునకు భద్రముగా చేర్చుటే. సాధారణముగా చెప్పాలంటే ఫీబే ఒక Postwomanగా ఉండియున్నారు. Postwoman ఆమె కదా ఇందులో ఏమి పెద్ద విషయము అని మీరు తలంచవచ్చును. కాని ఆ కాలక్రమములో ఎటువంటి వాహన సౌకర్యమును లేకుండా ఒక స్త్రీ క్రీస్తుకొరకు నిజాయితిగా తన పనిని చేసినది.

కఠిణమైన పరిచర్య చేసి క్రీస్తుకొరకు వైరాక్యముతో నిలబడి అపోస్తలుడైనటువంటి పౌలువద్ద ప్రశంసను పొందుకొనుట అంత సులభం కాదు. కాని పౌలు ఫీబేను తనయొక్క ఆత్మీయ సహోదరిగా చూచుచున్నాడు. ఫీబే పౌలు సహోదరి అనబడే పరిస్థితిలో మాత్రం ఉండలేదు. ఫీబేయొక్క నిజమైన పరిచర్య వారిని పరిశుద్ధుల జాబితాలో చేర్చు స్థాయికి హెచ్చించియున్నది. అదిమాత్రము కాకుండా ఫీబే అందరికి, విశేషముగా అపోస్తలుడైనటువంటి పౌలుకు ఆదరణగా ఉండినది. కాని తాను వారిని కెంక్రేయ ఊరియొక్క సంఘములో సేవకురాలు అని పౌలు చెప్పుచున్నాడు.

ఫీబేయొక్క పరిచర్య చిన్నది అయినా కాని దానిని చేయుటకు ఆమె ముందుకు రాకయుండినట్లయితే “దేవునియొక్క ప్రేమ, పాపపు జీతము ఏమి? ఆత్మీయ మనుష్యుని యొక్క పరిస్థితి ఏమిటి?” వంటి రోమ పత్రికలో గల అన్ని విషయములును మనము తెలుసుకొనలేక పోయేవారము. ఈ పరిచర్యను బాధ్యతతో చేసిన ఫీబే మిక్కిలి గొప్ప మహిళ.

**దీనిని చదువుచున్న యవ్వనస్థులారా, మీ యొక్క పరిచర్య చిన్నదిగా ఉండినను ఫీబే వలె నిజాయితీగాను ఉత్సాహముతోను చేసి క్రీస్తుకొరకు ప్రయాసపడండి.**



# ఓటమి విజయముగా మారినది



**యేసయ్యాని ఎరుగని కుటుంబములో జన్మించి, కన్నవారికి లోబడకుండా, చదువులో ఓటమికి పైన ఓటమిని చవిచూసిన సహోదరి ధనం, నేడు ప్రభుత్వ కార్యాలయములో ఉద్యోగము చేస్తూనే పరిచర్య చేస్తూ వచ్చుచున్నారు. వారియొక్క విజయమునకు కారణం ఏమి అన్నదానిని వారివద్దనే అడిగి తెలుసుకుందాం?**

## మీ గురించి మీ కుటుంబమును గురించి చెప్పండి?

నా పేరు ధనం. నేను తెన్‌కాసి జిల్లా శంకరన్ కోవిల్ తాలుకాలో గల వాడికోట్టయ్ అనబడే గ్రామములో, యేసయ్యాను ఎరుగని పారంపర్యముగా, భక్తికలిగిన ఒక కుటుంబములో పుట్టి పెరిగాను. నా కన్నవారికి నేను రెండవ కుమార్తెను. నా ఇంట్లో నేను మాత్రమే రక్షించబడియున్నాను.

## మీ యొక్క చిన్నతనము గురించి చెప్పండి?

నా ఇంట్లో చిన్నపిల్లగా నేను ఉండినందువలన బాగా గారాబముగా పెరిగాను. వ్యవసాయ కుటుంబములో జన్మించిన నేను కుటుంబములో కష్టమును అర్థంచేసుకోకుండా పెరిగాను. నేను ఏది కావాలని కోరుకుంటానో దానిని పొందుకొనే తీరుతాను. ఇంట్లో డబ్బు ఉన్నాయా? లేవా? అని ఆలోచించకుండా మారాము చేసి అడిగి తీసుకునేదానిని.



అందువలన నా కన్నవారు బాగా కష్టపడ్డారు. వారిని అనేకసార్లు కన్నీరు చిందింపజేశాను. ఎదిగెకొలది నా కన్నవారిని కొట్టి గాయపరచుటకును ప్రారంభించాను. నా కన్నవారికి లోబడని బిడ్డగా, ఎదిరించి మాట్లాడే బిడ్డగా వారిని గౌరవించని బిడ్డగా చిన్న వయస్సులో ఉన్నాను.

## సరే... అప్పుడు మీరు ఎలా రక్షించబడ్డారు?

నా యొక్క రక్షణ అన్నది నా విద్యతోపాటు సంబంధం కలిగినది. నేను పాఠశాల చదువుచున్నప్పుడు నా స్నేహితురాలు నాకు యేసయ్యాను గురించి చెప్పేది. కానీ, నేను ఆమె మాటలను నిర్లక్ష్యము చేసి, సరదాకి వినేదానిని. ఆమె నా వద్ద చెప్పేదానిని కొనసాగిస్తూనే ఉండేది. పరీక్ష సమయములలో మాత్రము అవసరము కొరకు యేసయ్యాను ఉపయోగించుకొనేదానిని. దాని తరువాత, గడచిన 2018వ సంవత్సరము షార్టుహ్యాండ్ టైపింగ్ చదువును చదివుచున్నప్పుడు వరుస ఓటములు కలిగుటకు ప్రారంభించినది. ఇందువలన మిక్కిలి బాధించబడ్డాను, మానసిక వ్యధకు లోనయ్యాను.

నాడు మొదలుకొని సక్రమముగా నా జీవితమును యేసయ్యకు అప్పగించుకొని ఆయనను స్వంత రక్షకునిగా మనస్సులో ఏర్పరచుకున్నాను. అప్పుడు ఒక దైవీక సమాధానము నా మనస్సులో నిండినది.

### సమాధానమును పొందుకొన్నారు, ఒకే.... మీ పాఠశాల చదువును గురించి చెప్పండి?

పాఠశాలకు వెళ్లుట అనునది నాకు బాగ ఇష్టము. కాని, నాకు కొన్ని పాఠములు కష్టముగా ఉన్నందువలన నా పాఠశాల జీవితము నాకు చేదుగా మారుటకు ప్రారంభించినది. నా యొక్క చదువునాకు ద్వేషముగా మారినది. తమిళ్ చదువుటకు తడబడేదానిని. వ్రాయుటలో లోపాలు తలెత్తేవి. ఆంగ్లము అనగానే నాకు కాకరకాయవలె నాకు చేదుగా ఉండేది. ఆంగ్లము చదువుటకు నేను మిక్కిలి కష్టపడేదానిని. ఎక్కువగా వ్రాతలలో తప్పులు దొర్లుతూ ఉండేవి. తమిళము అయిన అక్షరములు కలిపి చదివేదానిని. ఆంగ్లము అది కూడ తెలియకుండా అద్యాపకులు మరియు తోటి విద్యార్థుల ముందర మిక్కిలి అవమానకరముగా నిలబడేదానిని. ఇందువలన, నేను కొన్ని తప్పులను చేయుటకు ప్రారంభించాను. అద్యాపకులు చదవమనిన ప్రశ్నలకు సమాధానములను ముందుగానే వ్రాసి యుంచుకొనుటకు ప్రారంభించాను. దానిని కూడ మా అధ్యాపకులు కనిపెట్టినట్లయితే ఇంకా అవమానములను ఎదుర్కొనేదానిని. నా పాఠశాల చదువులో 6-10 వ తరగతి సాధారణ పరీక్షలకు ముందువరకు ఆంగ్ల పాఠములో వరుస ఓటములనే చూసాను. ఒక్కసారి కూడ ఉత్తీర్ణత సాధించలేదు. సాధారణ పరీక్షలోను ఓటమిని చూసి పాఠశాలకు అవమానమును తీసుకుని వచ్చేదానిని అని నా అధ్యాపకులద్వారా ఎదురుచూడబడ్డాను.

ఇంకా, 10-వ తరగతి సాధారణ పరీక్షను గురించి భయము నన్ను చుట్టుముట్టుటకు ప్రారంభించినది. నేను ఓటమిపాలై, అందరి ముందు అవమానము పొందెదనో అని నా మనస్సు కలతచెందుట ప్రారంభించినది. పరీక్ష వ్రాయుటకు ముందుగా పరీక్ష ఫలితములు విడుదలయ్యే రోజును గురించిన భయము, వణుకు నన్ను ముట్టడించినది. ఇందువలన,



ఒంటరితనములో మిక్కిలి బాధపడుటకు ప్రారంభించాను. “ఇటువంటి ఇబ్బందికరమైన ఒక పరిస్థితిలో యేసయ్య మాత్రమే నాకు సహాయము చేయగలరు; నా అధ్యాపకులో, నా స్నేహితురాళ్లో, నా కన్నవారో సహాయము చేయలేరు” అని గ్రహించి, యేసయ్యను ఆనుకొని చదువుటకు ప్రారంభించాను. నాకు విజయమును అనుగ్రహించండి యేసయ్యా, నేను సిగ్గుపడకూడదు అని ప్రారంభించాను. దేవుడు నా అవమానమును మార్చి ఆంగ్ల పాఠములో 58 మార్కులు సాధించుటకును, 500-కు 408 మార్కులను సాధించుటకు కృపను అనుగ్రహించారు. ఇలాగ దేవుడు నా తలను పైకెత్తెను.

దాని తరువాత, పై చదువులోను ఆయనను ఆనుకొని చదువుకొనుటకు ప్రారంభించాను. తెలియని ఆంగ్ల పదాలకు పైన తమిళములో వ్రాసి యుంచుకొని చదువుటకు ప్రారంభించాను. ఇందువలన నా అధ్యాపకులు వ్రాయమని చెప్పే ప్రశ్నోత్తరములకు వెంటవెంటనే సమాధానమును వ్రాసుకొని వెళ్లేదానిని. నేను చూసి వ్రాస్తాను అని నా అధ్యాపకులు గారు దగ్గర కూర్చొని మరల వ్రాయమని చెప్పేవారు. నేను చక్కగా వ్రాయడమును చూసి ఆయన ఆశ్చర్యపడ్డారు. ఇలా కొంచెం కొంచెముగా నా నింద మారుటకు ప్రారంభించినది. అందరు అధ్యాపకులును నాతో బాగ మాట్లాడుటకు ప్రారంభించారు. దాని తరువాత, నా పాఠశాల చదువు మిక్కిలి ఇంపైనదిగా మారుటకు ప్రారంభించినది. నా అధ్యాపకులు కూడ నన్ను చదువుకొనునట్లు ప్రోత్సహించారు. నేను కూడ ప్రార్థనతోనే చదివాను. దీని ఫలితముగా పన్నెండవ తరగతిలో మొత్తముగా అన్నింటిలోను 1039 మార్కులను పొందుకొనునట్లు దేవుడు కృపను అనుగ్రహించారు.

పాఠశాల చదువును ముగించికూడ నేను షార్టుహ్యాండు, టైపురైటింగ్ వంటి తరగతులకు వెళ్లుటకు ప్రారంభించాను. అంతవరకు దేవునికి లోబడుచుండిన నేను కొన్ని స్థలములలో క్రింద పడుటకు ప్రారంభించాను. నా ప్రార్థన తగ్గుటకు ప్రారంభించినది. ఆయనను ఆనుకొన్న

అనుభవము తగ్గుటకు ప్రారంభించినది. ఇందువలన నా చదువులో నేను ఓటమిని చవిచూసాను. ఇంకా ఓటమియొక్క బాటలు మాత్రమే. నేను పాపమును వదిలి మారుమనస్సు పొందువరకు దేవుడు నాకు జయమును అనుగ్రహించలేదు. 2 సంవత్సరములు ముగించవలసిన చదువును 4 సంవత్సరములు చదివాను. చివరిగా నేను పాపమును గ్రహించి నేను మారుమనస్సు పొందినతరువాతనే దేవుడు నాకు షార్టుహ్యాండు మరియు టైపురైటింగ్ చదువులో జయమును అనుగ్రహించారు.

## సూపర్.... టైపురైటింగ్ కోర్సు ముగించి మీరు ప్రస్తుతం ఏమి చేయుచున్నారు?

దాని తరువాత, ప్రభుత్వ పరీక్షకు నేను ప్రార్థనతో సిద్ధపడుటకు ప్రారంభించాను. ఆలయమునకు తప్పకుండా వెళ్లేదానిని. 'నన్నుకూడ ఒక ప్రభుత్వ అధికారిగా మార్చండి యేసయ్యా' అని ప్రార్థనతో ప్రభుత్వ పరీక్షను వ్రాసాను. పరీక్షలో విజయమును పొందాను. గడచిన సంవత్సరము (2023) అక్టోబర్ నెల నుండి నేను ఒక ప్రభుత్వ శాఖలో పనిచేయుచు వచ్చుచున్నాను. ఎవరినైన హెచ్చించుటకును బలపరచుటకును ఆయన హస్తముచేతనే అవును



అన్నటువంటి మాటనుబట్టి, ఎందుకు పనికిరాని జ్ఞానములేని లోకములో, బంధములచేత లోకువగా చూడబడిన నన్ను నేడు దేవుడు హెచ్చించి ఘనపరచియుంచారు

## చదువుచున్నటువంటి యవ్వనస్థులకు మీరు ఏమి చెప్పదలచుకున్నారు?

మనలను హెచ్చించుటకు దేవునికి ఒక నిమిషము చాలును. కాని ఆయన మనవద్ద ఎదురుచూచుట లోబడుటే. మీరు కూడ ఆయన మాటలకు లోబడుటకు మిమ్ములను అప్పగించుకొనండి. మీవల్ల సాధ్యమైనంతవరకు కఠిణముగా శ్రమించండి. దేవుడు జయమును అనుగ్రహించును. మిమ్ములను సాక్షిగా నిలబెట్టును.



ప్రియమైన యవ్వనస్థులారా! మీరు కూడ ఓటమికి పైన ఓటమిని ఎదుర్కొని సమాజములో తలదించుకొని నిలబడుచున్నారా? సహోదరి ధనం వ్యతిరేకతల మధ్యలోను ప్రభువుకు లోబడి ఆయనను ఆనుకొని నిలబడినందువలన నేడు ప్రభుత్వ ఉద్యోగములో దేవుడు ఆమెను హెచ్చించియున్నారు. సమాజముచేత తృణీకరించబడినను దేవుడు ఆమె యొక్క శాశ్వతమైన తీర్మానము చొప్పున మనలను చేర్చుకొనును. కాని ఆయనకు మీరు లోబడవలెను. నేడు మిమ్ములను అప్పగించుకొనండి. దేవుడు మీ యొక్క జీవితమును మార్చును.

## పరీక్షకు విద్యార్థినీ, విద్యార్థులు చేయవలసినవి...



1. కవరుపేజిమీద నిర్దేశించిన స్థలములో సంతకముచేయవలెను.
2. జవాబు పత్రములో ఒక పేజీలో 20 మొదలుకొని 25 వరుసలవరకు వ్రాయవలెను.
3. జవాబు పత్రములో రెండువైపుల వ్రాయవలెను.
4. రఫ్ వర్కులు అన్ని జవాబుపత్రములో క్రింది భాగములో పొందుపరచవలెను.
5. ప్రశ్న సంఖ్య తప్పకుండా వ్రాయవలెను.
6. రెండు సమాధానములకు మధ్యలో స్థలము వదిలి వ్రాయవలెను.
7. ప్రశ్నపత్రములో వరుస (A & B) మార్కులు ప్రక్కల వ్రాయవలెను.
8. జవాబు పత్రములో నీలం, నలుపురంగు కలిగిన పెన్నులద్వారా జవాబులను స్పష్టముగా వ్రాయవలెను.
9. జవాబు పత్రములో వ్రాయని పేజీలలో అడ్డుగీత గీయవలెను.






# ఇండియా మహిళా సాధకులు

## సైనా నెహ్వాల్ (బ్యాట్మింటన్)




ఒలింపిక్స్ క్రీడలో చివరి ఘటం వరకు ముందుకు వెళ్లిన ఇండియా వీరనారి అనబడిన సాధనను తన వశముచేసుకొనినవారు సైన నెహ్వాల్. 2012లో లండనులో జరిపిన ఒలింపిక్ పోటీలో వెండిని పొందుకొనిన మొదటి ఇండియన్ అనబడిన సాధనను సాధించారు. ఇండియాలో బ్యాట్మింటన్ క్రీడలో మహిళలు పెద్ద స్థాయిలో సాధించుటకవుతుంది అని తలంపుతో, చాలా యవ్వన మహిళలకు ఉద్వేకమును కలిగించారు. సైనా యొక్క పట్టువదలని ప్రయత్నం 24 అంతర్జాతీయా చాంపియన్ పథకములను పొందుకొనుటకును, రాష్ట్రపతి చేతులమీదుగ బిరుదులను తీసుకొనుట జరిగింది. యవ్వన వీరులు, వీరనారులు ప్రోత్సహించే ఉద్దేశముతో వీరియొక్క స్వంత ఊరు అయిన హర్యానాలో బ్యాట్మింటన్ అకాడమి ప్రణాళికలో కలిసి పనిచేయుచున్నారు.

## మేరీ గోమ్ (మల్లయుద్ధ వీరనారి)



ఈమె ఇండియాలో మణిపూర్ రాష్ట్రమునకు చెందిన మల్లయుద్ధ వీరనారి. 2020వ సంవత్సరం పద్మ విభూషణ్ బిరుదును పొందుకొన్నారు. ఈమె ప్రపంచ మహిళల మల్లయుద్ధ పందెములో వరుసగా 5 సార్లు బంగారు పథకం సాధించిన మొదటి ఇండియ వీరనారి. ఇండియా యొక్క ఈశాన్య రాష్ట్రమైనటువంటి మణిపూరుకు చెందిన మేరీ గోమ్ ముగ్గురు పిల్లలకు తల్లి.

## అన్నా రాజం మల్హోత్రా (ఇండియా యొక్క మొదటి మహిళా ఐ.ఏ.ఎస్ అధికారిణి)



ఈమె ఇండియా యొక్క మొదటి మహిళా పరిపాలనాధికారి. ఈమె కేరళయొక్క, ఆలపుయా జిల్లా, నీరనం అనబడే ఊరిలో ఒట్టవెలిల్ ఓ.ఏ.జార్జ్ మరియు అన్నా పాల్ గారికి కుమార్తెగా జన్మించారు. 1950వ సంవత్సరములో ఐ.ఏ.ఎస్. పరీక్ష వ్రాసి విజయమును సాధించారు. దీని ద్వారా స్వతంత్ర ఇండియా యొక్క మొదటి మహిళా ఐ.ఏ.ఎస్ అధికారిణిగా ఈమె బాధ్యతలు స్వీకరించారు. రాజాజి వంటి 7 ముఖ్యమంత్రులతో కలిసి పనిచేశారు. 1989వ సంవత్సరము ఈమెకు పద్మ భూషణ్ భిరుదు ఇవ్వబడినది.

## హీనా జైశ్వాల్ (ఇండియా యొక్క వైమానిక దళముయొక్క మొదటి ఇంజినీర్)



చండీఘరుకు చెందిన పైలెట్ లెఫ్టినెంట్ హీనా జైశ్వాల్, ఇండియా వైమానిక దళములో (IAF) చేర్చబడిన మొదటి మహిళా వైమానిక ఇంజినీర్ అని చరిత్రను సృష్టించియున్నారు. జనవరి 5వ తేదీ IAF యొక్క ఇంజినీరింగ్ విభాగంలోనికి మార్చబడిన జైశ్వాల్, తుపాకి కాల్పులు బృందముయొక్క నాయకురాలిగాను, విమానముయొక్క ముఖ్యమైన హెచ్చయిన బ్యాటరీ కమాండరుగాను పనిచేశారు.

Heart Beat




# EXAM Fear

నా పేరు కాంచన. నేను 12వ తరగతి చదువుచున్నాను. నా యొక్క ప్రభుత్వ పరీక్షల గురించి బాగా భయం కలిగియున్నాను. పరీక్ష రోజులు దగ్గరయ్యే కొద్ది నా భయం ఎక్కువగుచూనే యున్నది. ఆ భయం చివరికి మానసిక ఒత్తిడిగా మారుచున్నది.

ఇంకా నా వల్ల అన్ని పాఠములలోను ఉత్తీర్ణత సాధించలేక పోవుచున్నాను. Commerce group చదువుచున్నాను, 6 పాఠములలో 4 పాఠములు fail అగుచున్నాను.

కాబట్టి పాఠమును వ్రాయుటకు మనస్సు లేదు. అందరు నన్ను బాగా వెక్కిరిస్తున్నారు. నా యొక్క మొత్తం total 600కు 120 మార్కులు మాత్రమే. నా ఇంట్లోను నన్ను బాగా తిడుతూనే ఉన్నారు. ఒక వైపు త్రాగే తండ్రిగారు. ఎల్లప్పుడు జగడమాడే అమ్మగారు.

ఇలా చాలా సందర్భాలు. చదువవలెను అన్నటువంటి తలంపే రాలేదు. ఒక వైపు కుటుంబ పరిస్థితి సక్రమముగా లేదు, మరో వైపు ఓటమి యొక్క తలంపు, భవిష్యత్తును గురించిన భయం నన్ను ప్రతిరోజు బాధించుచున్నది.

కొన్ని సందర్భాలలో 'నిన్ను ప్రేమించుటకు ఎవ్వరు లేరు, నీకు ఎటువంటి సామర్థ్యము లేదు, చదువుటకు బుద్ధి కూడ లేదు, నీవు జీవించి ఏమి లాభము, కాబట్టి నీవు చనిపో" అన్నటువంటి శబ్దము నా చెవిలో వినపడుచున్నది. నాకు ఏమి చేయవలెనని తెలియడంలేదు. నా వల్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించుటకు కూడ కాలేదు. నా జీవితములో అభివృద్ధి సాధించుటకు కాలేదు. నాకు సహాయము చెయ్యండి. – కాంచన. తిరుప్పూర్.

ప్రియమైన చెల్లి కాంచన, మీ యొక్క ఉత్తరం చదువుటకు మిక్కిలి వేదనకరముగా ఉన్నది. చదువులో కలిగే ఓటములు, మానసిక వేదనను కలిగించే కుటుంబ పరిస్థితులు, మిమ్ములను పనిచేయకుండా చేయు పరీక్ష భయం బాగ అర్థమగుచున్నది.

కాంచన, మీ యొక్క భయము మాత్రమే మిమ్ములను పనిచేయనివ్వకుండా బాధించుచున్నది. ఈ భయం మీ వద్దనుండి తొలగిపోవునప్పుడు, మీ ద్వారా సులభముగా పనిచేయుటకు వీలగును. ఈ భయమును సక్రమముగా నిర్వర్థించుట ద్వారా మీరు సులభంగా ఎదుర్కొనుటకు అవుతుంది. ప్రత్యేకముగా పరీక్ష సమయములలో కలిగే భయమునకు కారణం, మీలో పాత ఓటములు అనే చెప్పవచ్చును. కొన్ని సార్లు ఓటములు కలిగినందువలన, ఆ 4 పాఠములలో ఉత్తీర్ణత సాధించుటకే కుదరదు అని నిర్ణయించుకొనుటకు కాదు.

Thomas Alva Edison – Electric Bulb కనిపెట్టి సాధన చేసినప్పుడు,



ఒక పత్రికవిలేకరి ఆయనను (Page No.9) చూసి, ఈ ఎలక్ట్రిక్ బల్బును 10,000 సార్లు ఓటమి తరువాతనే కనిపెట్టారా? అని అడిగారు. అందుకు Thomas Alva Edison 10,000 సార్లు నేను ఓటమిపాలుకాలేదు, బదులు 10,000 మార్గములలో ఈ ఎలక్ట్రిక్ బల్బు వెలగదు అన్నదానిని తెలుసుకున్నాను అని బాగా నొక్కిచెప్పారు.

ఒక సారి ఓటమి పాలైతేనే మనము సొమ్మసిల్లి పోవుచున్నాము. కాని తన యొక్క ఆవిష్కరణ బాటలో 10,000 సార్లు ఓటమి పాలైనను, విసుగుచెందకుండా ఇంకో సారి ప్రయత్నించి సాధనను సృష్టించి, చీకటి నిండిన ప్రపంచములో వెలుగును నింపారు Edison.

## కాంచన, మీరు విజయమును సాధించుటకు కొన్ని టిప్స్...

* మొదటగా అవుతుంది అన్నటువంటి ఆత్మవిశ్వాసమును మనస్సులో ఉంచుకొనవలెను.

* ఎన్ని వరుస ఓటములు వచ్చినను "అవుతుంది" అని, మరో ప్రయత్నించే ఆలోచన కలిగియుండవలెను.

* మీకు కఠిణముగా తోచే 4 పాఠములలో సాధ్యం అవుతుంది అన్నటువంటి క్రొత్త ఆలోచనతో చదువుటకు ప్రయత్నించండి.

* మీ యొక్క అధ్యాపకులయొక్క సహాయము, బాగా చదివే స్నేహితులయొక్క సహకారము ఉపయోగించుకొనండి.

* ఇంట్లో చదువుటకొరకైన పరిస్థితిలేనట్లయితే మీ యొక్క పాఠశాల లేదా కొన్ని భద్రత కలిగిన ప్రదేశములలో చదువుకొనుటకు ప్రయత్నించండి (మిద్దెపైన, గ్రంథాలయం మరియు స్నేహితుల యొక్క ఇంట్లో చదువుకొనవచ్చును).

* మీ యొక్క కుటుంబ పరిస్థితి మీ యొక్క భవిష్యత్తును నిర్వీర్యం చేయనేరదు అని దృఢముగా నిశ్చయించుకొనండి.

* కాంచనా, మీ వలె ఓటమి వలలో ఉన్నటువంటి చాలా మంది విద్యార్థులకు, యేసు క్రీస్తు ఒక క్రొత్త నమ్మకముతో, బలమును అనుగ్రహించి చతికిల పడిన జీవితమును కట్టి లేపియున్నారు.

"దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మనియ్యలేదు."
(2 తిమోతికి 1:7).

*మొదటగా ఆయన అనుగ్రహించే బలము (Power) మీకు ఒక క్రొత్త నమ్మకమును ఇచ్చి, కొన్ని వరుస ఓటములకు తరువాతను 'నా వల్ల అగును' అన్నటువంటి తలంపుతో పనిచేయుటకు బలమును ఇచ్చును (You will get the new power to process your studies).

* రెండవదిగా, ఆయన అనుగ్రహించే యిష్టం, ఇంతవరకు మీరు చదువకుండ ఉండుటకు కారణం చదువుటకు యిష్టం లేదు. యేసు మీరు చదువుటకు ఒక క్రొత్త యిష్టమును ఇచ్చుటవలన యిష్టముతో మీరు చదువుటకు ప్రారంభించునప్పుడు, ఖచ్చితముగా విజయము నిశ్చయము.

* మూడవదిగా, మంచి జ్ఞానమును ఇచ్చును. అనేక సందర్భాలలో మీరు, గందరగోళములో ఏమి చదివేది, ఎలా చదివేది అని కలతచెందియుండవచ్చును. కాని ఇప్పుడు యేసు మీకు మంచి జ్ఞానమును అనుగ్రహించుటవలన మీ ద్వారా అన్నింటిని చక్కగా ఆలోచించి, వ్యూహముతో చేయుటకు సామర్థ్యము కలుగును..

**కాబట్టి కాంచన సొమ్మసిల్లి పోవద్దు. మీ చెవ్వులలో వినపడు శబ్దమునకు చెవిపెట్టకుండా. యేసు మిమ్ములను జీవింపజేయు దేవుడు. మీరు విజయముతో జీవించుటకు ఖచ్చితముగా సహాయము చేయును. కాబట్టి భయపడకండి. యేసయ్య మీద మీ నమ్మకము ధృఢముగా నిలబడునప్పుడు, మీ యొక్క భయము తొలగి, బలమును పొందుకొని , కోరికను సాధించుకొని, మంచి జ్ఞానమును పొందుకొని విజయముతో జీవించుటకు అవుతుంది. All the Best!**



# యేసుని గాయములు

మనయొక్క శరీరములో చిన్న గాయము లేదా కొద్ది కోసుకుంటే ఎటువంటి ప్రయత్నము చేయకుండ కొద్ది రోజులలో వాటంతట అవే స్వస్థత పరచబడుటను చూచుటకు అగుచున్నది. ఇటువంటి చిన్న గాయములు మనలను పెద్దగ చింతించునట్లు చేయవు. కాని మన శరీరములో స్వస్థతపరచలేనటువంటి గాయములు, బలహీనతలు, రోగములు కలుగునప్పుడు అవి ఒకటితరువాత ఒకటి పెద్ద బాధింపును కలిగించును. ఇటువంటి గాయములను లోకములో కనిపించే మందులచేత స్వస్థతపరచగలము. కాని ఈ లోకములో స్వస్థత పరచలేనటువంటి గాయములు రోగములు మనకు కలుగునప్పుడు ".... అతడు (యేసు) పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5).

యేసు సిలువను మోయుటకును కొరడాలతో కొట్టబడుటకును తనను తానే అప్పగించుకొనినందువలన ముందు ఉన్న మనుష్యుడు ఆదాము అతిక్రమములను కలిగిన గాయమును తరువాత వచ్చినవాడైనటువంటి యేసు యొక్క దెబ్బలచేత స్వస్థతపరచబడుచున్నది.

"కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు." (యెషయా 50:6) అన్నటువంటి లేఖన వాక్యము నెరవేరునట్లు మనయొక్క పాపములచేతను అక్రమములచేతను కలుగు రోగములను బలహీనతలను మార్చుటకు యేసు తనను సిలువలో అప్పగించుకొన్నారు. కొరడాతో కొట్టబడుట అనునది ఏదో ఒక జాటీతోనో, బెల్టుతోనో కొట్టుట కాదు. రోమా ప్రభుత్వం ఒకరికి భయంకరమైన శిక్షను శరీరములో ఇచ్చుటకు తలంచినట్లయితే కొరడాతోనే కొట్టేవారు. చర్మము తొలిచివేయబడుట రక్తము చిందించబడుట సర్వసాధారణముగా జరుగును.

యేసు శరీరములో తగిలిన ప్రతి ఒక్క దెబ్బ ఎంత లోతుకు దిగి ఆయన యొక్క చర్మమును తొలిచివేసియుండును అని కొంచెం ఆలోచించి చూడండి. 'దున్నువారు నా వీపు మీద దున్నిరి వారు చాళ్లను పొడుగుగా చేసిరి'. (కీర్తనలు 129:3). మనము సుఖముగా జీవించవలెను అనుటకొరకు ఇన్ని గాయములను, నొప్పులను యేసు సిలువలో భరించి దేవుని నీతిని బయలుపరచారు.

మనకు శరీరములో కలిగే గాయములు కొద్ది రోజులు వేదనను కలిగించి అదృశ్యమగును. కాని మన మనస్సులో కలిగే గాయములు మన యొక్క నిత్యజీవమును బాధించును. విరిగిపోయిన మనస్సు స్వస్థపరచబడనట్లయితే మనుష్యుడు నడిచే శవమువలె మారిపోవును, అతని యొక్క పూర్తి జీవితము బాధించబడుతుంది. అన్ని రకాలైనటువంటి ఆస్థులును అంతస్తులును కలిగియున్నటువంటి జక్కయ్య మనస్సులో ఏదో ఒక గాయం ఉండియుండవచ్చును. నన్ను ప్రేమించుటకును అభిమానమును చూపుటకును ఎవరును లేరు అన్నటువంటి విచారం అతనియొక్క హృదయమును కఠిణముగా గాయపరచియుండవచ్చును. అందువల్లనే 'అందరు ప్రజలును ద్వేషించి వెలివేసినను యేసు ఎలాంటివారు?' అని చూచుటకు ఆయన హృదయము పరితపించింది. గాయపడిన ఆయన



యొక్క హృదయము యొక్క గాయమును కట్టునట్లు యేసు “….. కన్నులెత్తి చూచి జక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా” (లూకా 19:5) అన్నారు. ఈ మాట అతని హృదయములో సంతోషమును తీసుకొనివచ్చుట మాత్రమే కాదు, విరిగి పగిలిపోయిన అతని హృదయము బలము పొందుకొనుట మాత్రమే కాదు నిత్యజీవమును అతను స్వాస్థ్యముగా చేసుకున్నాడు. “గుండె చెదరినవారిని ఆయన బాగుచేయువాడు వారి గాయములు కట్టువాడు.” (కీర్తనలు 147:3) అన్నటువంటి లేఖన వాక్యమునుబట్టి యేసు జక్కయ్య యొక్క హృదయము యొక్క గాయమును కట్టి స్వస్థపరచారు.

మన బహిరంగ జీవితములో మనము ఎంత మంచివారిగా కనిపించినను, తన నిజమైన పరిస్థితిని గ్రహించి గుండె చెదరి ప్రార్థించే హృదయమును, కృంగిపోయిన ఆత్మతో తనను పిలిచే ప్రజలను ఆయన మాత్రము త్రోసివేయడు.

యేసయ్య యొక్క ప్రధాన శిష్యులలో ఒక్కరిగా ఉన్నటువంటి పేతురు యేసయ్యను మూడు సార్లు తృణీకరించిన తరువాత “అప్పుడు ప్రభువు తిరిగి పేతురువైపు చూచెను…” (లూకా 22:62). ఆ ఒక్క చూపులోనే పేతురు తనయొక్క తప్పును గ్రహించి. ‘యేసు చెప్పినట్లుగానే నేను చేసేసానే! దేనినైతే చేయనని చెప్పానో దానినే చేసానే!’ అని హృదయము నొచ్చుకొని మనస్సు విరిగి ఏడ్చాడు. తప్పుచేసానన్న హృదయముతో ముక్కలుముక్కలుగా విరిగి పోయి వెలుపలికిపోయాడు. “విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు.” (కీర్తనలు 51:17) అనబడే వాక్యమును బట్టి తన తప్పును గ్రహించి పేతురుయొక్క హృదయమును ఓదార్చునట్లు పునరుద్ధానముచెందిన యేసు ఆయనను వెదకి వెళ్లి గాయమునుకట్టి స్వస్థపరచి, తనయొక్క ప్రేమను బయలుపరచారు.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, నేడు ఉన్నటువంటి వైద్యము మందులు మనలో ఉన్నటువంటి వ్యాధిని అదుపులో ఉంచుటకు సహకరించునే గాని, నిరంతరముగా వ్యాధిని స్వస్థపరచదు. కాని “నేను సిలువలో కొట్టబడిన యేసుని విశ్వసించుచున్నాను” అని “ఆయన చిందించిన రక్తం నా శరీరమును హృదయమును గాయములను మార్చును” అని మీరు విశ్వసించునప్పుడు స్వస్థపరచబడెదరు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము - తిరుపతిలో

యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక

రోజు: ఏప్రిల్ 7 (ఆదివారము)
సమయం: సాయంత్రం 4 గం
మొదలుకొని రాత్రి 7 గంటల వరకు

స్థలం: ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము,
అన్‌లిమిటెడ్ Show room ఎదురుగా,
తిరుపతి.



సందేశము ప్రార్థన:
సహో. సతీష్ కుమార్

సంప్రదించుటకొరకు: 79892 95442 | 94889 38305



# అనుకోని ప్రయాణం

యవ్వనస్థులకు నాయొక్క ప్రియమైన శుభములు. 'నీ ద్వారా సాధించలేవు' అని పలువురు మనవద్ద చెప్పియుండెదరు. వారు చెప్పినటువంటి మాటలు కఠిణముగా ఉండినందువలన, వెంటనే 'సాధించి చూపిస్తాను లేదంటే చూడండి' అని ఉద్వేకముతో మాట ఇచ్చేస్తాము. కాని రోజులు గడిచే కొలది ఓటమి అవమానము మన దగ్గరకు వచ్చునప్పుడు మనము ఇచ్చిన మాట కొద్ది కొద్దిగా మనలను వదిలి వెళ్లిపోవుటకు ప్రారంభించును. ఒకవేళ దీనిని చదువుచున్నటువంటి మీరు ఈ పరిస్థితిలో ఉన్నారా? Don't worry! మీ యొక్క మాటను నెరవేర్చవలసినటువంటి సమయము ఇది. మిమ్ములను ప్రేరేపించగలిగినటువంటి సాధకురాలి యొక్క విజయ ప్రయాణం మీకొరకు.

Maria Conceicao పోర్చుగల్ (Portugal) చెందినవారు. పేద కుటుంబములో జన్మించారు. మరియా యొక్క అమ్మగారు పేదరికముతో జీవించినందువలన, మరియా క్రిస్టియానా అనబడే అమ్మాయి మరియాను తన కుమార్తెగా దత్తత తీసుకున్నారు. వారికి ఆరుగురు పిల్లలు. ఏడవదిగా మారియాను పెంచుకొనుటకు ముందుకు వచ్చారు. వారు ఒక పారిశుధ్ధ్య కార్మికులు. వారు ప్రేమను కరుణను ఇతర పిల్లలవద్ద ఎలా చూపించుట అని మారియాకు నేర్పించారు. పాఠశాల చదువును చదివి ముగించి ఎమిరేట్ విమానశ్రయములో విమాన ఉద్యోగస్థురాలిగా తన జీవిత ప్రయాణమును ప్రారంభించారు మారియా. విమానములో ఆమె యొక్క ఉద్యోగము కాఫీ, టీ, టిఫన్ ఇచ్చుట.



ఒకరోజు మారియా పనిచేయుచున్న విమానము బంగ్లాదేశ్ నందు గల డాకాలో ఆగింది. విమానము బయలుదేరుటకు చాలా సమయము పడుతుంది అన్నందువలన డాకాను చుట్టి చూచుటకు వెళ్లారు మారియా. ఈ సంఘటన మారియా జీవితమును మార్చివేసినది. డాకాలో మారియా చూసినవి అంతా ఆకలితో ఉన్నటువంటి అనేక చిన్నారులు, కఠిక దరిద్రతలో ఉన్నటువంటి అనేక కుటుంబములు. వారి అందరివద్దకు వెళ్లి మాట్లాడారు మారియా. అక్కడనుండి తిరిగి వచ్చునప్పుడు, "తక్కువలో 600 పిల్లలను కరువునుంచి కాపాడుతాను" అని మాట ఇచ్చి వెనుతిరిగారు.

'మాటను ఎలా నెరవేర్చబోవుచున్నాను' అన్నటువంటి తలంపు ఆమె మనస్సులో పరుగెడుతూనే ఉన్నది.

తాను సంపాదించు ఇంత మొత్తము మాటను నెరవేర్చుటకు సరిపడదు అని నిర్ణయించుకొని, వైమానిక ఉద్యోగమునుండి బయటికి వచ్చేసారు. ‘పెద్ద మొత్తములో సాధించినట్లయితే ఆర్థిక సహాయము లభించును’ అని కొందరు చెప్పినదాని నిమిత్తముగా పట్టువదలక, శిక్షణ మరియు ఆత్మవిశ్వాసముతో, దీనిలాగ అనే



- టాంజానియాలో ఉండు కిలిమంజరో కొండమీదకి ఎక్కి సాధన చేశారు.
- ఎవరెస్టు అధిరోహించిన మొదటి పోర్చుగ్రీస్ మహిళ అనబడే చరిత్ర సృష్టించారు.
- ఆరు వారములలోనే ఏడు ఖండములలో, ఏడు మారథాన్ పోటీలలో కలుసుకొని పరుగెత్తారు.

సాధనలను సృష్టించారు. గిన్నిస్ సాధన ద్వారా సాధించిన ధనమును బంగ్లాదేశ్ పిల్లలయొక్క విద్య ఖర్చుకొరకు ఉపయోగించారు. వీరియొక్క పెంపుడు తల్లిగారి పేరుమీద మరియా క్రిస్టినా Foundationను నడుపుచున్నారు. మొదట 39 పిల్లలతో ప్రారంభించబడిన ఆమె యొక్క సేవ, ప్రస్తుతం 600 పిల్లలతో వచ్చి నిలబడుచున్నది. ఆశ్చర్యపడే సాధకురాలిగా పని చేయుచున్నారు.



దీనిని చదువుచున్న ప్రియమైన యవ్వనస్థులారా! మారియా క్రీడాకారిణిగా ఎదగలేదు. కాని ‘600 పిల్లలను కాపాడుతాను’ అని ఆమె ఇచ్చిన మాటను 10 గిన్నిస్ రికార్డులను సృష్టించి వారిని ఉద్వేకపరచినది. మీరు కూడా అనేక సమయములలో నేను ‘సాధించి చూపిస్తాను’ అని అనేక వాగ్దానలను చెప్పియుండవచ్చును. ఛేసిన వాగ్దానమును నెరవేర్చారా? లేదా మరచిపోయారా? సాధకుడు ఎటువంటి కుంటిసాకులు చెప్పి మూలను పెట్టడు. అన్ని పరిస్థితులను ఎదిరించి ముందుకువెళ్లును. ఇదే సరైన సమయము మీ జీవితములో నెరవేరుటకు తెగింపుతో పనిచేయండి!

యేసు విడిపించుచున్నాడు ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, **సహో. మోహన్ సి లాజరస్**





# ఎందుకు సిలువ!!

“అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన పాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను.” (మత్తయి 20:28)
ఈ ప్రపంచములో పుట్టిన ఏ మనుష్యుడును ‘నేను జీవించుటకు కోరుచున్నాను’ అని మాత్రమే చెప్తారు. కాని యేసు మాత్రమే’ నా ప్రాణమును ఇచ్చుటకొరకు, నేను ఈ ప్రపంచమునకు వచ్ఛాను’ అని చెప్పారు. ఆయన చెప్పినట్లుగానే, ఆయన యొక్క 33½ వయస్సులో కల్వరి సిలువలో మరణించుటకు తనను అప్పగించుకున్నారు.

ఆయన తనయొక్క సిలువను మోసుకొని, హెబ్రీ భాషలో గొల్గొత అని చెప్పబడు కపాలస్థలం అనబడే స్థలమునకు వెళ్లెను. అక్కడ ఆయనను సిలువలో వేశారు; ఆయనతో కూడ ఇంక ఇద్దరిని రెండు వైపుల యేసుని మధ్యలో సిలువలో వేశారు (యోహాను 19:17,18). యేసు సిలువను మోసుకొని యెరూషలేము మార్గముగుండా వెళ్లి గొల్గొతా అనబడే కొండమీద సిలువలో కొట్టబడి చంపబడ్డారూ. ఆయన రెండు చేతులలోను చీలలు కొట్టబడి రక్తము కారినది. ఆయన యొక్క తలలో ముళ్లకిరీటము ఉంచబడినందువలన రక్తము కారినది. ఆయన యొక్క కాళ్లలో చీలలు కొట్టబడి రక్తము కారినది. ఇద్దరు బందిపోటు దొంగలమధ్యలో ఒక దొంగవలె ఆయన వ్రేలాడదీయబడి ఆ సిలువలో తన ప్రాణమును అప్పగించారు.

## మనలను సృష్టించిన దేవుడు, ఎందుకు ఒక దొంగవలె మరణించవలెను?


ఎలా ఒక కాలములో ఇంగ్లాండు దేశం ప్రపంచంలో పలుదేశములను పరిపాలించినదో, అదేవిధముగా ఇశ్రాయేలు దేశమును కూడ రోమా ప్రభుత్వం బానిసగా చేసి ప్రభుత్వము చేసినది. రోమ ప్రభుత్వాన్ని ఎవరైన ఎదిరించినను, వారికి వ్యతిరేకముగా పనిచేసినను సిలువ మరణం అనబడే మిక్కిలి కఠోరమైన మరణ శిక్ష విధించేవారు. కాబట్టి ఆ సర్వాధికార ప్రభుత్వమును చూసి ప్రజలంతా భయపడి వణికారు. ఒక మనిషిని సిలువలో వేయుటకు



అప్పగించినట్లయితే, 39 సార్లు కొరడాతో కొట్టి చిత్రహింసలు పెట్టేవారు. కొరడాతో కొట్టుట అనునది, అది ఒక సాధారణమైన కొరడాకాదు, దాని కొనలో ఇనుప గుండ్లు ఉంచి, దానికి మధ్యలో కొక్కెములాంటి ముళ్లు ఉండును. రెండుసార్లు వీపు మీద కొట్టేటప్పుడే చర్మమును చింపుకొని వచ్చును. అలా 39 సార్లు యేసు ఆ కొరడాతో కొట్టబడ్డారు. ఆయన వీపులోగల చర్మమంతా చింపివేయబడినది. ఈ వేదనకు తరువాత మిక్కిలి భారమైన సిలువను తన భుజముమీద మోసుకొని వెళ్లారు. (ఆయన మోసుకొని వెళ్ళిన ఆ సిలువ 180 కిలో బరువు కలిగినది. దాని పొడవు 15 అడుగులు, వెడల్పు 8 అడుగులు కలిగినది).

యేసు గాయపడి, శరీరం చింపబడి రక్తపు మడుగులో ఉన్నప్పుడు,

తడబడి ఆ భారమైన సిలువను మోసుకొని వెళ్లారు. మతనాయకులు ఆయనను అవమానపరచారు, కేవలపరచారు. ఆయన మీద ఈర్ష్యకలిగినవారు యేసయ్యను చూచి నవ్వుకున్నారు. యేసయ్యను గొల్గొతా కొండపైకి తీసుకొని వచ్చినప్పుడు, ఆయన యొక్క వస్త్రములను అంతా చెదరి, ఆయనను సిలువలో పడుకోబెట్టి చీలలు కొట్టి వ్రేలాడదీశారు. ఒక ఆరోగ్యకరమైన ఒక మనుష్యుడు ఆ సిలువలో మరణించుటకు 11 గంటలసేపు సమయపు అని చరిత్ర చెప్పుచున్నది. కాని యేసు 6 గంటల సేపు ఆ సిలువలో వ్రేలాడి మరణించారు అని గ్రంథములో చూచుచున్నాము.



## యేసూ ఎందుకు ఈ ఘోరమైన మరణమును అంగీకరించవలెను?

ఆయన మరణించి పునరుద్ధానము చెందుట ఆవశ్యకముగా ఉండెను. మరణ శిక్ష ఇచ్చు అధికారం పొందుకొనిన పిలాతు అనబడే రోమా గవర్నర్. యేసయ్య మీద ఈర్ష్య కలిగిన మతవాదులు, యేసయ్యను తీసుకొని వెళ్లి గవర్నరుకు ముందుకు నిలబెట్టి, అబద్ధ నేరములను మోపి, యేసయ్యను చంపవలెనని ఆలోచన చేసారు. పిలాతు అన్నింటిని విచారణ జరిపి, 'ఇతనివద్ద ఎటువంటి తప్పు నేను చూడలేదు; ఇతను నిందారహితుడు, మీరు చెప్పె ఎటువంటి నేరము ఇతని వద్ద లేదు, మీరు అబద్ధమైన నేరమును మోపుచున్నారు' అని ఆయన తీర్పు చెప్పారు. కాని ఆ మతవాదులు, 'యేసయ్యను సిలువలో వేసి చంపవలెను, లేదంటే మీ యొక్క పదవిని మేము హరించివేసెదము' అని పిలాతును బెదిరించినందువలన, తన పదవిని కాపాడుకొనుటకు, యేసును సిలువలో వేయుటకు అప్పగించాడు అని లేఖనములో చూచుచున్నాము.

## యేసు నిందారహితుడు అని నిరూపించబడిన తరువాత కూడ, ఎందుచేత సిలువలో వ్రేలాడదీయబడవలెను?

యేసయ్యను ఎవరు సిలువలో వ్రేలాడదీయలేరు. ఎటువంటి న్యాయస్థాన తీర్పు ఆయనను సిలువకు తీసుకొనిపోలేదు. రోమా ప్రభుత్వము కూడ ఆయనను సిలువలో వేయుటకు కుదరదు.

ఎటువంటి మతవాదులు ఆయనను సిలువలో వ్రేలాడదీయుటకు కాదు. 'మనకొరకు, మనయొక్క పాపముల కొరకు యేసు తమను తామే సిలువలో అప్పగించుకొన్నారు' (గలతీ. 1:4) అని వ్రాయబడియున్నది. 'నా ప్రాణమును తీయుటకు ఎవరికి అధికారము లేదు. ఎటువంటి ప్రభుత్వము నా ప్రాణమును తీయజాలరు. నేనే నా ప్రాణమును ఇచ్చుచున్నాను, దానిని మరల తీసుకొనెదను' అని యేసు చెప్పారు.

'నా ప్రాణమును ఇచ్చుటకును నాకు అధికారము కలదు, దానిని మరల తీసుకొనుటకు నాకు అధికారము కలదు' (యోహాను 10:18) అని యేసు చెప్పుచున్నాడు. ఆయన చెప్పినట్లుగానే, యేసు సిలువలో ప్రాణమును ఇచ్చి, మూడవరోజు ప్రాణములతో లేచి నేటికి జీవించుచున్నాడు.

నేటికి యెరూషలేముకు వెళ్లినట్లయితే, యేసు సిలువలో వేయబడి మరణించిన ఆ స్థలం ఉన్నది. ఆయనను సమాధి తోటలో పాతిపెట్టారు. మూడవరోజు మరణమును జయించి ప్రాణముతోకూడ లేచారు. ఆయన నేటికి జీవముతో ఉన్నారు.

**నాకు ప్రియమైన యవ్వన కుమారుడా, కుమార్తె! ఎటువంటి పాపము చేయని యేసు నీ కొరకు, నా కొరకు సిలువ మరణమునకు తనను అప్పగించుకున్నారు. మీరు క్రైస్తవుని ఉండినను, క్రైస్తవులు కానివారైనను; ఈ లోకములో పుట్టిన ప్రతి మనుష్యుని కొరకును, యేసు సిలువలో మరణించుటకు తనను అప్పగించుకున్నారు. మరణమును జయించి పునరుద్ధానుడై లేచిన నేటికి జీవముతో ఉండు మన సర్వశక్తిమంతుడైన దేవుని నేడు నీ హృదయములోనికి అంగీకరించుటకు సిద్ధమా?**

## ఆన్ లైన్ అప్పు

దేశము మొత్తంలో 3 సంవత్సరములలో 5000కన్న ఎక్కువైనవారు ఆన్ లైన్ అప్పులద్వారా ఆత్మహత్యలు చేసుకొన్నట్లుగా అధికారికంగా కేసులు నమోదు చేయబడినది. డిజిటల్ పద్ధతిలో పొందుకొనబోవు ఈ అప్పు అనునది ఆన్ లైన్ లోను అని ప్రజలద్వారా పిలువబడుచున్నది. అప్పు తీసుకొని తిరిగి తెల్లించలేని పరిస్థితిలో చిక్కుకొని, గొంతును పట్టుకొనే త్రాడుగానో ఇది మారిపోవుచున్నది. మొదట వడ్డీ లేని ఋణము, అతి తక్కువ ఇంటరెస్టులో వడ్డీ, అని అంతా చెప్పి పెద్ద మొత్తములో అప్పుగా పొందుకొనవచ్చును అన్నటువంటి నమ్మకమును కలిగిస్తారు. కాని ఈ ఋణమును పొందుకొని మరల కొన్ని వాయిదాలు చెల్లించిన తరువాతనే వడ్డీపై వడ్డీ, మీటర్ వడ్డీ కన్నా ఎక్కువైన పద్ధతిలో ఆన్ లైన్ అప్పులకు వడ్డీ మరలించబడుచున్నది.

### ప్రార్థన విన్నపములు

1. ఆన్ లైన్ ద్వారా ఋణమును పొందుకొన తలచిన వినియోగదారులు ఋణమును తీసుకొనుట పాపము అన్నదానిని గ్రహించుకొనునట్లు ప్రార్థించండి.

2. డిజిటల్ పద్ధతిలో ఋణమును ఇచ్చి ప్రజలను ఇబ్బందికి గురిచేసే ఆన్ లైన్ Appలు అడ్డుపడి నిలుపబడుటకు ప్రార్థించండి.

3. సుమారు 5000కన్నా ఎక్కువైనవారు ఆత్మహత్యలు చేసుకొనుటకు ఈ అతలాకుతల పరిస్థితి కొనసాగకుండా ఆపబడుటకు ప్రార్థించండి.

4. ప్రజలలో అవగాహన కలుగునట్లును, వడ్డీ ఎక్కువగా వసూలు చేయువారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనునట్లును ప్రార్థించండి.

# ప్రార్థించే హస్తముతో మార్చ్ 2024

## మహిళలకు వ్యతిరేకమైన దౌర్జన్యాలు

ఇండియాలో సంవత్సరము పొడవునా 20 వేలకు పైన అమ్మాయిలు దౌర్జన్యమునకు లోనగుచున్నారు అని ఐ.రా. నివేదిక వివరాలు చెప్పుచున్నవి. ఒక గంట సేపటికి 39 లైంగిక వేదింపులు నమోదగుచున్నవి. గడచిన 10 సంవత్సరములకు మాత్రము 2,78,886 కేసులు నమోదు చేయబడినవి. 75.8 లక్షల మంది స్త్రీలు నివసించు ఢిల్లీలో 13 వేలకు పైన నేరములు నమోదు చేయబడినవి. ఢిల్లీలో 1 లక్షమంది మహిళలు 182 మంది బాధించబడుచున్నట్లు నివేదిక వివరములు చెప్పుచున్నవి. అంతర్జాతీయ స్థాయిలో 85 కోట్ల 20 లక్షల మంది స్త్రీలు తమయొక్క 15 సంవత్సరములకే లైంగిక వేదింపులకు లోనగుచున్నట్లు పరిశోధనలో తెలియజేయబడినది. ప్రపంచస్థాయిలో 15 మొదలుకొని 25 సంవత్సరములకు చెందిన 4 అమ్మాయిలలో ఒకరు (25%) అనగా సుమారు 641 మిలియన్ అమ్మాయిలు తమయొక్క 20 సంవత్సరములను పొందుకొనులోగా లైంగిక లేదా శారీరకముగా దుష్ప్రయోగము చేయబడుచున్నట్లుగా పరిశోదన చెప్పుచున్నది.

### ప్రార్థన విన్నపములు

1. లైంగిక వేధింపులకు లోనగు స్త్రీలు విడిపింపబడునట్లు, వారియొక్క జీవిత నాణ్యత అభివృద్ధి చెందునట్లు ప్రార్థించండి.

2. ఇండియాలో జీవించు మహిళలకు భద్రత కలుగునట్లు, నేరములు అడ్డగింపబడునట్లు ప్రార్థించండి.

3. యవ్వనప్రాయంలో లైంగిక వేధింపులకు లోనగు ఆడ పిల్లలపైన దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

4. మన దేశములోగల మహిళలకు అవగాహన కలుగునట్లు, వారు జాగ్రత్తగా ఉండునట్లు ప్రార్థించండి.

# ఆన్ లైన్ మోహం

ప్రపంచ స్థాయిలో సినిమా చూడటంలో ఇండియా దేశం మూడవ స్థానములో కలదు. అందులో 30% మంది మహిళలు. 18 మొదలుకొని 24 వయస్సుగలవారు 44% కలరు. 25 మొదలుకొని 34 వయస్సుగలవారు 41% అని నివేదిక వివరములు తెలియజేయుచున్నవి. 46% ఇండియన్స్ అంతర్జాలములను ఉపయోగించువారు. ఆన్ లైన్ నందు ఎక్కువ సమయము వెచ్చించు పిల్లలు అశ్లీల చిత్రములకు బానిసయైయున్నారు. 2020-21వ సంవత్సరములో దేశము మొత్తం సైబర్ నేరములు 12% హెచ్చించియున్నట్లుగా తెలియజేయబడియున్నది. అశ్లీల సామాజిక మాధ్యమాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించిన తరువాత కూడ, అంతర్జాలములలో సులభంగా అశ్లీల చిత్రములు చూడగలుగుచున్నారు.

## ప్రార్థన విన్నపములు

1. అశ్లీల చిత్రములను చూసే అలవాట్లలో చిక్కుకొనియుండే ప్రతిఒక్కరు ముట్టబడునట్లు ప్రార్థించండి.

2. కేంద్ర ప్రభుత్వము చేత నిషేదించబడిన చాలా వెబ్ సైట్లు మరియు యాప్‌లు వట్టి పేరుకు మాత్రమే పనిచేయుటను ప్రభుత్వం నిషేధించుటకు ప్రార్థించండి.

3. అశ్లీల చిత్రములను చూచుట పాపము కాదు అన్నటువంటి మానసిక స్థితి మార్చబడి, ఆ పాపమునుండి విడుదలను పొందుకొనుటకు ప్రార్థించండి.

4. అశ్లీల చిత్రముల ద్వారా లైంగిక దుష్ప్రయోగమునకు లోనగు చిన్నపిల్లలు విడిపించబడుటకు ప్రార్థించండి.










# ఎన్నికలు

ఇండియా స్వాతంత్ర్యము తరువాత ఇంతవరకు 17 పార్లమెంటు ఎన్నికలను జరిపించింది. ఇండియాలో 543 నియాజకవర్గములు కలవు. పార్లమెంటులో లోక్ సభ సభ్యుల పదవీకాలం జూన్ 16, 2024 నాడు ముగియుచున్నది. ఇండియాలో 28 రాష్ట్రములు, 8 యూనియన్ ప్రదేశములు కలవు. 91 కోట్లమంది ఓటర్లు ఓటు వేయనున్నారు. గడచిన 2019 ఎన్నికలలో 267 పార్లమెంటు సభ్యులు మొదటిసారి క్రొత్తగా పార్లమెంటుకు ఎన్నిక చేయబడ్డారు. ఇండియా దేశములో లోక్ సభ నియోజకవర్గములు (పార్లమెంటు నియోజకవర్గములు) 543 కలవు. అందులో 524 నియోజకవర్గములు 28 రాష్ట్రములు మిగిలిన 19 నియోజకవర్గములు 8 యూనియన్ ప్రదేశములు కలవు.

## ప్రార్థన విన్నపములు

1. 2024వ సంవత్సరము జరుపబడబోవు పార్లమెంటు ఎన్నికలలో దేవుని పాలన కలుగునట్లు, ప్రభువుకు చిత్తమైనవారు ఎన్నిక కాబడునట్లు ప్రార్థించండి.

2. ఓటు వేయబోవు సుమారు 91 కోట్లమంది ప్రజలయొక్క మానసిక కన్నులు తెరవబడునట్లు, సరైన అభ్యర్థులను ఎన్నుకొనుటకు సరైన పద్ధతిలో ఓటు వేయునట్లు ప్రార్థించండి.

3. దొంగ ఓట్లు వేయకుండా నివారించబడునట్లు ఎన్నికల సంఘం మరియు రక్షణశాఖ మెలకువతో పనిచేయునట్లు ప్రార్థించండి.

4. ఎన్నికలకు సిద్ధపడు పార్టీలు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండునట్లు ప్రార్థించండి.

TEC - 2

# చరవాణిని నియంత్రించు!



**HELLO FRIENDS!** గడచిన నెల **DIGITAL WELLBEING** అనబడే **OPTION**లో గల**SCREEN TIME** మరియు **APP TIMERS** గురించి తెలుసుకున్నాము.

అది మీకు usefulగ ఉండినది అని, దానిని ఉపయోగించి అనేకులు మిమ్ములను సమయమును వ్యర్థము చేయకుండునట్లు చక్కని ఉపయోగముగల పద్ధతిలో వినియోగించియుంటారు అని నమ్ముచున్నాము. ఈ నెలకూడ మీకు క్రొత్త ఒక settingను నేర్పించుటకు మేము సిద్ధముగా ఉన్నాము. సాధారణముగా మన జీవితములో అభ్యంతరములు కలుగుట సాధారణ విషయమే.

మనము పరిశుద్ధముగా జీవించుటకు ప్రయత్నించునప్పుడు సాతాను మనకు అభ్యంతరములను తీసుకొని వచ్చును. మనుష్యుల ద్వారానో లేదా పరిస్థితుల ద్వారానో లేదా ప్రకృతి ద్వారానో అభ్యంతరములను కలిగించుటకు ప్రయత్నించును. మనుష్యుల ద్వారా; మనము ఏదైన పనిని చేయుటకు ప్రయత్నించునప్పుడు, దానిని చేయనివ్వకుండా అడ్డగించుట, తప్పుడుగా మాట్లాడుటవంటివి. మనలను సొమ్మసిల్లజేయు విషయములను చేయుట ద్వారా మనము చేయు పనిని సక్రమముగా చేయకుండా అడ్డగించబడును.

యేసుకూడ ఒకసారి "... అభ్యంతరములు రాకపోవుట అసాధ్యముకాని అవి ఎవనివలన వచ్చునో వానికి శ్రమ!" (లూకా 17:1) అని పొందుపరచియున్నారు.

తదుపరి, పరిస్థితుల ద్వారా కలిగే అభ్యంతరములు మనము ఒక పనిని చేయుటకు ప్రారంభించునప్పుడు 'ఏదో ఒక పరిస్థితి,






ఇంట్లో కలుగే పరిస్థితి, శరీరములో ఏర్పడే అనుకోని బలహీనత' వంటి పరిస్థితుల ద్వారా మనము చేసే పని అడ్డుపడును. తరువాత ప్రకృతి ద్వారా కూడ అభ్యంతరములు కలుగును. ఎక్కడైన వెళ్లవలసిన సమయములో వర్షము వచ్చి అభ్యంతరములు కలుగవచ్చును. మనము దానిని చూసి వెళ్లవలసిన స్థలమునకు వెళ్లకుండా అక్కడే ఉండిపోతాము.

ఇటువంటి పలు అభ్యంతరములు కలుగును మార్గములు ఉండినను, ఈ tech ప్రపంచములో మొబైల్ phone వినియోగము అనేకమైనటువంటి యవ్వనస్థులకు అతిపెద్ద అభ్యంతరముగా కలదు.

అనవసరమైన apps ద్వారాను అనవసరమైన advertisements ద్వారా కూడ యవ్వనస్థులయొక్క పరిశుద్ధ జీవితమును అభ్యంతరములు కలుగవచ్చును.

కొన్ని సందర్భములలో ఆపదయైన పాపములలో బానిసగా మారకుండినను, మొబైల్ ఫోనులో వచ్చే notification కూడ మనలను మాటిమాటికి దానిని చేతిలోనే ఉంచుకొనునట్లు ప్రేరేపించుచున్నది.

ఇటువంటి బానిసత్వమునుండి బయటికి వచ్చుటకు, అభ్యంతరములలో నుండి తప్పించుకొనుటకు, ఒక మార్గము కలదు. SETTINGS -> DIGITAL WELLBEING AND PARENTAL CON-TROLS నకు వెళ్లి చూచినట్లయితే focus mode, మరియు bedtime mode అని ఉండును. ఈ focus mode ఉపయోగించి మీరు చదివే సమయము పనిచేయు సమయము అని జీవితమునకు అవసరమైన సమయములలో ఈ mode on చేసుకొనవచ్చును.




Focus modeకు లోపల వెళ్లినట్లయితే మీరు అవసరమయిన సమయమునకు అనగా మీరు చదివే లేదా పనిచేయు సమయమునకు మాత్రము అనవసరమైన కొన్ని applicationలు ఆఫ్ చేసి ముఖ్యమైన appsను మాత్రము enable చేసి కొనవచ్చును.

దీని ద్వారా అనవసరమైన appsలలో notifications కూడ మీరు చదివేటప్పుడే లేదా పని చేసేటప్పుడే మీకు ఆటంకము కలిగించదు. మీకు అభ్యంతరము కలిగించదు.

ప్రతివాడును తాను చేయుపనిని పరీక్షించి చూచుకొనవలెను (గలతీయులకు 6:4) అనబడే వాక్యమునకు తగినట్లుగా మనము మనలను మనమే పరీక్షించి పరిశుద్ధ జీవితమును కాపాడుకొనెదము.

Sleep mode ద్వారా మీరు నిద్రపోయేటప్పుడు ఎటువంటి అభ్యంతరములు లేకుండా మీరు నిద్రపోవునట్లు అది సహాయము చేయును.

**ఒకే friends!
ఈ నెల Techh info
మీకు ఉపయోగకరమైనదిగా
ఉన్నది అని
నమ్ముచున్నాము.
ఇంకా రాబోయేనెల
ఇంకొక
infoతో మిమ్ములను
కలుసుకొంటాను. Bye!**

தகவல்: காலேப்





# రైలు ప్రయాణం....

(విగ్నేష్ అలవాటుగా నిలబడే ప్లాటుఫారముకు స్నేహితుడు ఆండ్రకొరకు వేచియున్నాడు, ఇద్దరు పలు సంవత్సరములుగా ఒకే రైలులో కార్యాలయమునకు వెళ్లే స్నేహితులు)

చెన్నై నుంగంబాకం రైలు నిలయం....

**విగ్గి:** "ఏమి అలవాటు ప్రకారము నాకన్నా ముందుగానే వచ్చేవాడు, ఈ రోజు ఇంత సమయము అయ్యింది ఇంకా మనిషి కనబడలేదే' అని ఆలోచిస్తూనే నిలబడుచున్నప్పుడు విక్కీయొక్క భుజము మీద ఎవరో చేతులుంచారు. తిరిగి చూచినప్పుడు ఆండ్ర.



**ఆండ్ర:** ఏమి విగ్గి భయపడ్డావా నేనే.... కొంచెం late అయ్యింది....

**విగ్గి:** అవును ! ఏమి late?

**ఆండ్ర:** అది ఒక పెద్ద కథ train వచ్చేసింది, ముందు trainలో ఎక్కి కిటికీ సీటు పట్టుకుందాం మరలా చెబుతాను.

ఇద్దరు కూర్చొని మాట్లాడుటకు ప్రారంభించారు.




దగ్గరలో చరవాణిలో ఒకరి యొక్క వీడియోని చూసి నవ్వుకున్నవ్యక్తిమీద ఇద్దరు చూపు మరలింది. ఇండియాలో ప్రముఖమైనవారు రాజకీయనాయకులు వారి వారి గొంతులో పాటలు పాడుట వలె AI సాంకేతికత ద్వారా తయారుచేయబడిన వీడియో అది…

**విగ్గి:** ఆండ్ర…. ఈ AI (Artificial Intelligence) వచ్చిన తరువాత ప్రపంచమే తలక్రిందులుగా మారినది… నీ ఏమి చెప్పుచున్నావు?




**ఆంధ్ర:** (విసుక్కుంటూనే) రాను రాను AI ద్వారా ఏమేమి సమస్యలు రాబోవుచున్నదో తెలియలేదు...

**విగ్గి:** (వెక్కిరింతగా నవ్వుకుంటూనే) వీడు ఎవడ్రా! ఎప్పుడు చూసినా బూమర్ లాగ మాట్లాడుతూ AIద్వారా ఎంత మంచివి ఉన్నవి తెలుసునా? నేను కూడా దీని గురించి చదివియున్నాను.

AI మనుష్యులయొక్క పనిని సులభము చేయుటవలన పని చేసే సమయము బాగా తగ్గిపోవుచున్నది.

మనుష్యులు చేసే తప్పులను అది తగ్గించుచున్నది, 24 గంటల సేపు ఉద్యోగము చేసే, లోతైన సముద్రములో, వేరే గ్రహములలో పరిశోధన చేయుటకు మనుష్యులు వెళ్లలేని పరిస్థితిలో కృత్రిమ జ్ఞానము ద్వారా తయారుచేయబడే రోబోట్లు వెళ్లగలవు అని పెద్ద జాబితాను చెప్పి ముగించాడు.

**ఆంధ్ర:** చిన్నగా నవ్వుతూ! విగ్గి నీవు చెప్పినదంతా సరైనదే. కాని అది ఒక వైపు మాత్రమే...

ఈ AI ఇప్పుడు చూచుటకు బాగానే తెలియును, కాని ఇది రోజులు గడిచేకొద్ది మనుష్యులను సోమరిపోతులుగా మార్చివేయును. మనుష్యులకు దేవుడు అనుగ్రహించిన వెలకట్టలేని ఆలోచించే శక్తిని, క్రొత్త విషయములను రూపొందించె సామర్థ్యమును తగ్గించి వారియొక్క మెదడును మందముగా చేసి పూర్తిగా యంత్రమును ఆధారము చేసుకొని జీవించుటకు అలవాటు చేస్తుంది. అది మాత్రమే కాదు AI సాంకేతికత ద్వారా మహిళలను తప్పుడుగా చిత్రీకరించి వీడియోలను సామాజిక వ్యతిరేకులు విడుదల చేయుచున్నారు. ఇప్పుడు నీవు ఉద్యోగము చేసే IT కంపెనీలో కూడ ఈ సాంకేతికతను తీసుకొని వచ్చుటను గురించి మాట్లాడుచున్నారా?

**విగ్గి:** (ఆలోచించినట్లుగానే) అవును... దానికి ఏమి?

**ఆంధ్ర:** హమ్.... అప్పుడు త్వరలో వేరే ఉద్యోగమును వెదకుటకు ప్రారంభించు...

**విగ్గి:** ఏమి అలా చెప్పుచున్నావు... నా ఉద్యోగము secured గానే ఉంది. (గందరగోళమైన స్వరముతో).

**ఆంధ్ర:** నువ్వు మాత్రమే చెప్పుకోవాలి. AI సాంకేతికతవలన అనేకుల యొక్క ఉద్యోగము తీసివేయబడినది. ఇందువలన నిరుద్యోగ సమస్య ఎక్కువగును అని చెప్పుచున్నారు. లోకములో గల 37% వ్యాపార వేతలు 2023 సంవత్సరములో తమయొక్క కంపెనీలో మనుష్యులను తొలగించి అందుకు బదులుగా AI సాంకేతికతను ఉపయోగించుచున్నారట. నీకు doubtగా ఉంటే వాట్సప్ లోఒక QR code పంపుచున్నాను స్కాన్ చేసి చూడు.

**విగ్గి:** ఓరి దేవుడా! ఇన్ని సమస్యలు ఇందులో ఉన్నదని తెలియక పోయినదే! అప్పుడు దీనికంతా ఏమి పరిష్కారం?

**ఆంధ్ర:** ప్రార్థన మాత్రము ఒక్కటే పరిష్కారం, లోకములో ఏమి సమస్య వచ్చినను 'అన్నింటికి తొలగించి కాపాడెదను' అని యేసు వాగ్దానము చేసియున్నారు నీవు కూడ ఆయన వద్ద ప్రార్థన చెయ్యి..

**విగ్గి:** నీకు ఒక చానెల్ దొరక కూడదే సైకిల్ gapలో నీ మతమును గూర్చి చెప్పేస్తావే...కిల్లాడి రా నీవు...చూద్దాం నీ దేవుడు ఏమి చేస్తారు అని. సరేరా రేపటికి చూస్తాం అని అతడు దిగే స్థలము వచ్చినవెంటనే సెలవు తీసుకొని వెళ్లాడు.


(ఆంధ్ర రక్షించబడిన క్రైస్తవుడు, విక్కి దేవుని మీద నమ్మకములేని వ్యక్తి)

వీరిద్దరి సంభాషణ కొనసాగును.....



# శ్రమకలిగిన తిమోతి

భాగం - 2



Hi friends...! అందరు ఎలా ఉన్నారు? ఈ కొనసాగింపు భాగములో మిమ్ములను ఇంకా కలుసుకొనుటలో చాలా సంతోషం. గడచిన నెల శీర్షికలో మనము తిమోతి యొక్క చిన్ననాటి ప్రాయమును గురించి ఆయన తనయొక్క చిన్నతనములోనే లేఖన వాక్యములను గురించి తెలుసుకున్నారు దాని వలన, ఆయన యొక్క అవ్వగారు మరియు అమ్మగారు యేసు క్రీస్తు మీద కలిగియున్నటువంటి విశ్వాసమును పట్టుకొన్నారు అని చూసాము.

## Non-Stop ఎదుగుదల:

ఒక విత్తనమును విత్తినట్లయితే దానికి బాగ నీరు పోసి దానిని పరామర్శించునప్పుడే అది బాగా చెట్టుగా ఎదిగి రుచిగల ఫలములను అందిస్తుంది కదా. అదే విధముగా పౌలు తిమోతిలో విత్తిన విత్తనము బాగా చెట్టుగా ఎదిగి మంచిగుణములు అనబడే అద్భుతమైన ఫలములను అందించుటకు ప్రారంభించినది.

పౌలు మొట్టమొదటి సారిగా లుస్త్రాకు వెళ్లి సువార్తను ప్రకటించునప్పుడు విశ్వాసియైన తిమోతిని, రెండవసారిగా అక్కడికి వెళ్ళినప్పుడు ఒక మంచి శిష్యునిగా చూచారు (అపోస్తలు 16:1). విశ్వాసి అనువాడు దేవునివద్దనుండి ఏదైన ఒక విషయమును నమ్మకముతో ఎదురుచూచే వ్యక్తిగా ఉండును. కాని శిష్యుడు అనువాడు తననే దేవునికొరకు అప్పగించుకొనువాడుగాను, నేర్చుకొను వాడుగాను, నేర్చుకొనుదానిని వెంబడించువాడుగాను దానిని ఆచరించువాడుగాను ఉండును.

తనకు సమాధానము వచ్చుటను గురించే ఆయన మీద రగిలించబడిన యేసయ్య యొక్క ప్రేమయొక్క నిప్పు యవ్వన ప్రాయములో ఆరిపోవునే? తిమోతి తాను క్రీస్తును వెంబడించు విషయములో తీసుకున్న నిర్ణయములో చలించిపోయి నిలబడ్డారా? లేదు. అది తొందరపడి తీసుకున్న నిర్ణయము కాదు కదా? ఉద్దేశపూర్వకముగా సంబంధముగా తనతో కలిసియున్న క్రీస్తుమీద కలిగిన ప్రేమను రుచి చూసిన నిమిత్తముగా తీసుకున్న నిర్ణయం. అదే, తను యవ్వన ప్రాయములో క్రీస్తు కొరకు ఏదైన చెయ్యవలెను అని ఆయనను ముందుకు త్రోసివేసినది. ఎంతమాత్రం చిన్న వయస్సులో వైరాక్యముగా ఉండినను, యవ్వన ప్రాయములో కొంచెమైనను లోకము వైపు ఎత్తి చూడవలెను అన్నటువంటి కోరిక లేవనెత్తును కదా? కాని మన తిమోతి కొంచెం Difference అండి రండి చూద్దాం.


అబ్బబ్బ ఒక విశ్వాసికి, శిష్యునికి ఎంత వ్యత్యాసము కలదు చూసారా? తిమోతి దేవునివద్ద దేనినైనను లేదా తనవద్ద ఎదురుచూచు విషయములను నెరవేర్చే ఒక మంచి శిష్యునిగానే మారియున్నారు.

ఎంత పెద్ద ఆత్మీయ ఎదుగుదల చూడండి friends. ఒక మంచి శిష్యునికి తగిన అన్ని అర్హతలు కలిగిన వ్యక్తిగ తిమోతి ఉన్నారు. తిమోతి స్వతహాగ భయము కలిగిన స్వభాము కలిగిన వ్యక్తి (1 కొరింథీ 16:10). కాని యేసు చెప్పినట్లుగానే తనను, లోకమును ద్వేషించుటకును, సిలువను మోయుటకును తెగింపు కలిగిన వ్యక్తి. (అప్పుడు, యేసు తన శిష్యులను చూచి ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను... మత్తయి 16:24).

మనము కూడ కొంచెం ఆలోచించి చూద్దాం. మనము రక్షించబడి ఎన్ని సంవత్సరములు అగుచున్నది. కాని మనయొక్క ఆత్మీయ జీవితము ఎదుగుదల ఎంత ఉన్నది? మనము విశ్వాసిగానే ఉన్నామా లేదా లోకమును ఉపేక్షించి సిలువను మోయుటకు తనను శుద్ధిచేసుకొనిన తిమోతివలె శిష్యునిగా ఉన్నామా?

## మంచి సాక్ష్యము కలిగిన తిమోతి:

సాధారణముగా యవ్వనస్థులైన మనము మనకొరకు Role model ఉంచుకొనియుండెదము. మనము ఎవరి ద్వారా ప్రేరేపించబడుతామో వారివలె Dress చేసుకొనవలెను, వారి వలె Hair Style చేసుకొనవలెను అలాగని చాలా ఆశలు ఉండును. కాలం గడిచేకొలది వారిని మనయొక్క జీవితములో ప్రతిఫలించువారిగానే మారిపోతాము.



యేసు క్రీస్తు ద్వారా ఎక్కువగా ప్రేరేపించబడిన తిమోతి అటువలెనే. యవ్వనములో యేసుని తన జీవితములో ప్రతిఫలించుటకు ప్రారంభించారు. ఆయన యొక్క యవ్వనమును గురించి ఎవ్వరు వేలెత్తి చూపలేకపోయారు. అపో 16:2లో 'అతడు సహోదరులవలన మంచిపేరు పొందినవాడు.' అని చదువుచున్నాము. సొంత ఊరిలోనే సాక్షిగా జీవించుట ఒక కఠిణమైన విషయం. కాని తిమోతి ఈకోనియాలోను, లుస్త్రలోను మంచిపేరు పొందుకొనిన వ్యక్తిగా ఉన్నారు. ఆయన యొక్క మంచిపేరు వలన ప్రేరేపించబడిన పౌలు తిమోతిని తనయొక్క పరిచర్యలోనే ఉంచుకున్నారు.

నేడు మనయొక్క సాక్ష్యము ఎటువంటిదిగా ఉన్నది? మనలను గురించి మనయొక్క చుట్టుప్రక్కలవారు ఏమి చెప్పుచున్నారు? మనయొక్క ఇంటివారు ఏమి చెప్పుచున్నారు? యవ్వనములో మంచి సాక్షి పొందుకొనుట అనునది ఒక కఠిణమైన విషయమే. ఎందుకనగా మొత్తము లోకముయొక్క చూపులు మనమీద ఉండును. ఒక తప్పుడైన విషయము మనయొక్క జీవితములో ఉండినట్లయితే' అది మనయొక్క జీవితమును మొత్తం ఎర్ర రంగులో వ్రాయబడినదానివలె అందరు దానినే ఎత్తి చూపెదరు.

మనకు మంచి సాక్షి ఉండినట్లయితే మన యవ్వనమును ఎవ్వరు నిర్లక్ష్యము చెయ్యరు. మనము మనయొక్క జీవితములో దేనిని కోల్పోయినను తిరిగి పొందుకొనుటకు అవుతుంది. కాని మంచి పేరును కోల్పోయినట్లయితే దానిని తిరిగి పొందుకొనుట చాలా కష్టం.

### చ్చ... ఎలాగండి తిమోతి మాత్రం ఇలా జీవించుటకు అవుతుంది?

తిమోతి తలచుకొనియుండినట్లయితే తనకు ఇష్టము వచ్చినట్లు జీవించియుండవచ్చును, కాని ఆయన ఒక అప్పగించుకొనబడిన క్రైస్తవునిగా, దేవునిని ఘనపరచువానిగా, దేవునికి ప్రథమ స్థానము ఇచ్చువానిగా ఉన్నందువలన మాత్రమే, నేడు ఆయన మనవలె గల చాలా మంది యవ్వనస్థులకు సవాలుగా ఉన్నారు. కళ్లు వెళ్లిన మార్గమును చూడదు, కాళ్లు వెళ్లిన మార్గములో నడవదు, మనస్సు వెళ్లిన మార్గములో ఆలోచించదు తన జ్ఞానేంద్రియములను అదుపులో ఉంచుకొని, సర్వమును సృష్టించిన దేవునికి తనను సమర్పించిన తిమోతి వలె మంచి శిష్యునిగా జీవించి చూపించుటకు మీరు సిద్ధమా? మనకు ఎప్పటికప్పుడు Hi చెప్పే పాపకార్యములకు తెగింపుతో Bye చెప్పేసి, యేసు క్రీస్తుని మనయొక్క జీవితములో ప్రతిఫలించి మంచిసాక్ష్యమును కలిగినవారిగా జీవించుటకు సిద్ధమా?

ఇదేవిధముగా తిమోతిని గురించి ఇంకా కొన్ని ఆసక్తికరమైన విషయములను తరువాయి భాగములో మనము చూద్దాం.

- వీర శకం కొనసాగును....

# నైనుగా నరకం!

భాగం – 2

Hello Friends గడచిన నెల నరకమును గురించి చాలా Interesting Facts తెలుసుకున్నాము right? Like నరకం ఎలాగుండును? నరకమును ఎవరు సృష్టించినది? నరకం ఎవరికొరకు సృష్టించబడినది? చాలా Questionsకు Answers తెలుసుకున్నాము. So ఈ నెలనుండి, సాతాను ఎటువంటి కార్యములను మనకు ఆశచూపించి, మనచేత పాపము చేయించినది, నరకమును టికెట్ ఇచ్చి పంపుటకు చూచుచున్నాడు అని చూడబోవుచున్నాము. పరిశుద్ధ గ్రంథము, "పాపము చేయు ఆత్మ నశించును" అని చెప్పుచున్నది. అలా మనము చేయు ఏమేమి పాపములు మనయొక్క ఆత్మను చంపి నిత్యనరకమునకు లోనగునట్లు చేయును అని ఒక పెద్ద List Bibleలో ఉన్నది. ఈ నెల మొదటగా లైంగిక పాపములను గురించి తెలుసుకుందాం.

## ఏమేమి లైంగిక పాపములు?

వ్యభిచారం, వేశ్యతనం, అపవిత్రత, కామవికారం, స్వలింగసంపర్కం (LGBTQ), హస్తప్రయోగం (Masturbation), జంతుసంయోగం (Mating with animals) మొదలగునవి. ఇటువంటి పాపమును చేయువారు పరలోకమునకు వెళ్లలేరు అని లేఖనము చెప్పుచున్నది. (1 కొరింథీ. 6:9,10; గలతీయులకు 5:19-21).

వివాహమునకు ముందు తప్పుడు సంబంధం ఉంచుకొనుట వేశ్యతనం (pre-marital sex). నేడు అనేక యవ్వనస్థులు కన్నవారికి తెలిసో తెలియకో చదువు కొరకు లేదా ఉద్యోగము కొరకు ఇంటిని వదిలి బయటి ఊరికి వెళ్లి బసచేసే స్థలములలో Live-in relationship అనబడే పేరులో, వారు కోరుకునే వ్యక్తితో వివాహమునకు ముందుగానే తప్పుడు సంబంధములో ఉన్నారు. నేడు కొందరు friends party, night out, pub వంటి అల్లరితో కూడిన ఆటపాటలలో మధ్యపానమును సేవించి ముందు వెనుక తెలియని ఒకరితో తమ కోరికలను తీర్చుకొనుటకు తప్పు చేయుచున్నారు. ఇంకా పలువురు Friends with benefits అని చెప్పుకుంటూ తమయొక్క అందమైన యవ్వన ప్రాయమును అపవిత్ర పరచుకొనుచున్నారు. దీనితోపాటు స్వలింగసంపర్కం (LGBTQ – మగవారితో మగ, స్త్రీతో స్త్రీ సంబంధము కలిగియుండుట) పాపము మనము జీవించుచున్న ఈ కాలములో ఎక్కువగుచున్నది. Yearly once, Pride Paradise అని ర్యాలీ జరుగును. ఇది దేవునిని కోపపరచే, దుఃఖపరచి, దేవుడు అసహ్యించుకునే పాపము. సొదొమ గొమొఱ్ఱా పట్టణం నశించుటకు కారణం ఈ పాపమే. ఈ పాపములు అన్ని యవ్వనస్థుల మధ్యలో ఎక్కువగుటకు ముఖ్యమైన కారణం అశ్లీల సామాజిక మాధ్యమాలు (Porn Websites). దీనిని చూసి చాలామంది యవ్వనస్థులు తమ సొంత శరీరమును అపవిత్రపరచుకొనుచున్నారు, చాలా లైంగిక వేధింపులు జరుగుచున్నవి. "…. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు." (1 కొరింథీయులకు 6:18) అని లేఖనము చెప్పుచున్నది.



వివాహమునకు తరువాత అక్రమ సంబంధము పెట్టుకొనుట వ్యభిచారం (Extra-marital affair). అనేక యవ్వనస్థులు వివాహమునకు ముందు వేరొకరిని ప్రేమించి, ఏదో ఒక కారణము చేత విడిపోయి ఇంకొకరిని వివాహము చేసుకున్నారు. వివాహమునకు తరువాత Facebook లేదా Instagram వంటి సామాజిక మాధ్యమాల ద్వారా బహుకాలముగా విడిపోయిన బంధాన్ని మరలా పునరుద్ధరించుకుంటున్నారు. Chatting, audio calls, వీడియో కాల్స్, meeting అని కొంచెం కొంచెముగా వేడిపుట్టి చివరిగా వివాహ నిబంధనను చెరిపివేసి తమ జీవిత భాగస్వామికి ద్రోహము చేయుచున్నారు. ఇందువలన కుటుంబ జీవితములో భారీ ఇబ్బందులు (సందేహం, జగడములు, divorce) జరుగవచ్చును. "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను...." (హెబ్రీయులకు 13:4) అని లేఖనము చెప్పుచున్నది.



ఈ Sexual sinsను మీరు ఆటగా తలంచకుండా. లోకములో ఎవరు చేయనిదా నేను చేయుచున్నాను అని కూడ తలంచవచ్చును. కాని దీని పర్యవసానములు మిక్కిలి మోసకరమైనవి. వివాహమునకు ముందు ఒకరితో కలిగియున్నటువంటి తప్పుడు సంబంధముల జ్ఞాపకములు మీ యొక్క లోతైన మనస్సులో నాటబడి మీరు ఇంకొకరిని వివాహము చేసుకున్న తరువాత జీవితమంతా మీకు పశ్చాత్తాపాన్ని కలిగిస్తూనే ఉంటుంది. మీ ద్వారా ఒక చక్కని కుటుంబ జీవితమును మీ జీవిత భాగస్వామితో జీవించలేకుండా రోజురోజుకి వివాహరద్దుతో ముగియవచ్చును. అది మాత్రమే కాకుండా పలు శారీరక పరమైన రోగములకు (HIV, STDs, Syphilis, gonorrhoea, hepatitis B) ఈ పాపములు దారితీస్తుంది. పలువురుu మానసికపరమైన రోగములకు లోనగుచున్నారు. పాతనిబంధన గ్రంథములో వ్యభిచారము వేశ్యతనము స్వలింగసంపర్కం వంటివి దేవుడు ద్వేషించు, అసహ్యించుకొను మిక్కిలి పెద్దదైన పాపములుగా ఎంచబడినవి. కాని క్రొత్త నిబంధనలో ఒక స్త్రీని, పురుషుడు మోహపు చూపుతో చూస్తేనే అది వ్యభిచారం అని లేఖనము చెప్పుచున్నది.

ఈ లైంగిక పాపముల పుట్టుక స్థలం కన్ను మాత్రమే. మోహమైన అశ్లీలమైన విషయములను మనము చూచునప్పుడు మొదటగా కన్ను ద్వారానే అవి లోపలికి వెళ్లి ఆలోచనను అపవిత్రపరచి మెల్లమెల్లగా అపవిత్రమైన విషయములను చేయించును. తరువాత ఇది ఆ మనుష్యుని యొక్క ప్రాణ, ఆత్మ, శరీరమును అని మొత్తమును బాధించును. "నీ దేహమునకు దీపము నీ కన్నే గనుక, నీ కన్ను తేటగా నుంటె నీ దేహమంతయు వెలుగుమయమై యుండును; అది చెడినదైతే నీ దేహమును చీకటిమయమై యుండును." (లూకా 11:34). మనము చేసే ఈ పాపముల యొక్క ఫలితము ఆత్మ మరణం. పాపమువలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).

యేసు క్రీస్తు యొక్క సిలువ మరణము ముందువరకు దేవుడు పరిశుద్ధత కలిగిన దేవాలయములో నివసించుచు వచ్చారు. కాని తండ్రి తన అద్వితీయకుమారుని మన కొరకు ఈ లోకములో రక్షకునిగా ఇచ్చిన తరువాత దేవుడు మనకు మిక్కిలి సమీపముగా మనుష్యులయొక్క హృదయములో నివసించుటకు ప్రారంభించారు. ఈ సత్యమును ఎరుగనివారే ఇన్ని పాపములను చేసి దేవుడు నివసించు పరిశుద్ధ స్థలమైనటువంటి తమ శరీరమును అశుద్ధపరచి దేవుడిని దుఃఖపరచుచున్నారు. "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? (1 కొరింథీయులకు 6:19).

దీనిని చదువుచున్నటువంటి ప్రియమైన యవ్వనస్థులారా! "నీ కన్ను నిన్ను అభ్యంతరపరచినయెడల దాని తీసిపారవేయుము; రెండు కన్నులు కలిగి నరకములో పడవేయబడుటకంటె ఒంటికన్ను గలవాడవై దేవుని రాజ్యములో ప్రవేశించుట మేలు" అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది (మార్కు 9:47). మనము జీవించు ఈ లోకములో అభ్యంతరములు, శోధనలు (temptations) ఉండుట నిజమే. అన్ని పాపములకు వెనుక అపవాది క్రియచేయుచున్నాడు. వాడు మిక్కిలి తంత్రముగలవాడు. సాతాను యొక్క లక్ష్యమే యేసుకొరకు పరుగెత్తే మిమ్ములను ఎలాగైన ఈ పాపములను చేయించుట Niceగ నరకమునకు తీసుకొని తీసుకోని వెళ్ళుట అనునదే.

మన యొక్క స్వంతబలముచేత ఈ పాపములను అధిగమించుట కఠిణం. కాని పరిశుద్ధాత్ముని యొక్క సహకారముతో వీటిని అధిగమించి సంపూర్తిగా విజయమును పొందెదము.

**మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. (రోమా 8:37)**

**OKAY FRIENDS, రాబోయే నెల నరకమునకు హేతువైన ఇంకొక పాపమును గురించి తెలుసుకుందాం.**



# బోధించు దేవుడు మనతో!!



"మనస్సులో చాలా కోరికలు, ఉన్నతమును చేరుకొనవలెను అన్నటువంటి కోరిక కలదు, కాని కోరుకున్న ఉన్నతమును పొందుకొనలేదే, ఎందుకు? అని ఆలోచించుచున్నారా?" అలాగైతే ఈ సంఘటన మీ కొరకు.

Shriya Shah-Klorfine (శ్రియా షా-క్లోర్ఫైన్) అనబడే యవ్వనస్థురాలు తొమ్మిది సంవత్సరాల చిన్నారిగా ఉన్నప్పుడు ఆమె మరియు ఆమెయొక్క కన్నవారు హెలికాప్టరులో ఎవరెస్టుకు వెళ్లియున్నారు, ఆనాటినుండి 8,850 మీటర్లు ఎత్తయిన Mt. Everestను శిఖరమును అధిరోహించవలెను అని ఒక లక్ష్యమును నిర్ణయించుకొని, ఈ శిఖరమును సాధించుటకు ప్రణాళికను సిద్ధముచేసి శిక్షణ, ప్రయత్నం చేసారు. తనయొక్క ఇంటిని $1,00,000 USDకి తాకట్టుపెట్టి, ఈ లక్ష్యమును చేరుకొనుటకు ఏది అడ్డంకిగ ఉండకూడదు అని Risk చేసారు.

2012వ సంవత్సరములో Mt. Everest ఎక్కుటకు ప్రారంభించారు. పైకి ఎక్కే కొలది కఠిణముగా ఉండినను 'ఇది నా జీవిత లక్ష్యం, దీనిని సాధించి తీరుతాను' అన్నటువంటి ఉద్రేకము, ఉత్సాహము ఉండేది. శిఖరమునకు వెళ్లగలిగే ప్రయాణములో, 17 గంటల సేపు ఎడతెగక ఎక్కారు. కాని వాతావరణము సక్రమముగా లేదు 'ఇక్కడనే ఆపి వేయండి'. మీ శరీరమును కొంచెం విశ్రాంతినివ్వండి అని పలువురు చెప్పినప్పటికిని, ఆ సలహాలను వినుటకు తృణీకరించి ప్రయాణమును కొనసాగించారు Shriya. కాని ఆమె అలసట మరియు పెద్ద రోగమునకు (Altitude sickness) కు గురయ్యారు.

ఈ పరిస్థితిలో బలమైన గాలి చేత వారు ఎక్కుచుండిన కొండప్రాంతము ముట్టబడి, కొద్ది గంటల సేపులో, "కాపాడండి" అన్నటువంటి శబ్దము వినేకొలది, కాపాడుటకు ఎవరి వల్ల కాలేదు. తనయొక్క 33వ సంవత్సరములో Shriya తన లక్ష్యమును పొందుకొనలేకుండా మరణించారు. $1,00,000 USD తాకట్టుగా పెట్టబడిన ఇల్లు పోయింది, ప్రాణము పోయింది, ఆమె యొక్క భర్త మానసిక దెబ్బతిన్నట్లుగా చెప్పుచున్నారు.



ఈ నిజమైన సంఘటనను కొంచెం పరిశీలించి చూసినట్లయితే Shriyaవద్ద

- ఆత్మవిశ్వాసము ఉన్నది
- శిక్షణ ఉన్నది
- తెగింపు, శక్తి, కల అన్ని ఉన్నది.

కాని, సరైన ప్రణాళిక లేదు. 17 గంటల సమయం విశ్రాంతి లేకుండా ఎక్కినది మొదటి తప్పు. వాతావరణము సరిగ్గాలేదు, ఆపద అని తెలుసుకున్నవెంటనే ప్రయాణమును ఆపియుండవచ్చును. 'పైకి ఎక్కుటకు' కలలు కనిన Shriya Shah, 'క్రిందికి దిగుటకు' ప్రణాళికను సిద్ధముచేయలేదే. మనము కూడ 'శిఖరమును అధిరోహించుటకు' కలలు కంటాము. కాని అధిరోహించిన శిఖరమును ధక్కించుకొనుట గురించి ఆలోచించేదిలేదు. ఈ సమయములో ఈ ప్రయత్నం చేయవచ్చునా? అని ఆలోచించకుండా, ఆతృతపడి వేగముతో పనిచేయుచున్నాము.

"అన్నింటిని సాధించవచ్చును", "అన్ని చెయ్యవచ్చు" అని చెప్పినవారిద్వారా సాధించుటకు కాలేదు. కాని, మన దేవుని ద్వారా సాధ్యపడని విషయం ఏదీ లేదు! "నా ద్వారా చేయుటకు కాని గొప్ప కార్యము ఏదైనా కలదా?" అని అడిగిన దేవుడు మీతోను, నాతోను ఉన్నారు. మనము ఆయనతో కలిసి ప్రణాళికను సిద్ధము చేయునప్పుడు, ఆయన మనతో కూర్చొని నేర్పించి, కాలమును సమయమును అందముగా బోధించునప్పుడు తెలివిగా తప్పించుకోవచ్చును!

లేఖనములో. ఆదిఖాండము 6-8వ అధ్యాయములలో నోవహును గురించి చదువుచున్నాము. లోకములో అతిపెద్ద Engineering Projectను దేవుడు నోవహునకు అనుగ్రహించారు. దేవుడు రూపకర్తగా, నిర్వహణాధికారిగా ఉండినట్లయితే నోవహు ఒంటరి వ్యక్తిగా ఉండి విజయవంతముగా చేసి ముగించాడు. ఎలా చెయ్యవలెను? దేనిని ఉపయోగించి చెయ్యవలెను? ఎప్పుడు దేనిని చెయ్యవలెను అన్న వాటిని నోవహునకు బోధించి, విజయమును అనుగ్రహించిన దేవుడు నేడు మీతో ఉన్నారు. ఆయనతో చేతులుకలిపి లక్ష్యమును నిర్దేశించుకోండి. జయము పొందుకొనండి!